# ఇండియన్ ఎకానమీ

## పట్టణీకరణ

★ ఉప పట్టణీకరణ వల్ల కనిపించే పెరుగుదలను Ribbon Settlement అంటారు.

★ Ribbon Settlements లో మౌలిక వసతుల అభివృద్ధిని Infill అంటారు.

**పట్టణీకరణ – కారణాలు (Causes of urbanisation):**

★ ఈ కారణాలు రెండు రకాలు:

1. ఆకర్షించేవి (Pull factors)
2. నెట్టబడేవి (Push factors)

### ఆకర్షించే కారకాలు

**1. వలసలు (Migration):**

★ వివాహ సంబంధిత వలసలు అత్యధికంగా ఉన్నాయి.

★ భారత్‌లో వలసలు నాలుగు రకాలుగా జరుగుతున్నాయి.

★ వలసదారులను అత్యధికంగా ఆకర్షిస్తోన్న రాష్ట్రాలు మహారాష్ట్ర, దిల్లీ, గుజరాత్, హరియాణా.

★ మహారాష్ట్ర వలసల రీత్యా నికరంగా 2.3 మిలియన్ల మందిని ఆకర్షించి, మొదటి స్థానంలో ఉంది.

**2. పారిశ్రామిక వృద్ధి (Industrial growth):**

★ భారత్‌లో వార్షిక పట్టణ జనాభా పెరుగుదల రేటు 2.32% కాగా 2009 – 10లో వార్షిక పారిశ్రామిక వృద్ధిరేటు 7.8% అని వరల్డ్ బ్యాంక్ (2010) నివేదిక తెలిపింది. దీనివల్ల పట్టణీకరణ జరుగుతుంది.

**3.** అధిక వేతనాలు, సౌకర్యవంతమైన జీవన విధానం, ఉద్యోగావకాశాలు, మంచి పనివేళలు, వినోద కార్యక్రమాలు ఇతర కారణాలు.

### నెట్టబడే కారకాలు

★ వ్యవసాయంపై ఆధారపడటం వల్ల తక్కువ ఆదాయం రావడం.

★ వ్యవసాయ పెట్టుబడులు అధికం కావడం.

★ అల్ప సాంకేతికతపై ఆధారపడటం వల్ల అల్ప ఉత్పాదకత రావడం.

★ పేదరికం, నిరుద్యోగం.

★ జనాభా పెరగడం వల్ల భూ కమతాలు చిన్నవి కావడం.

★ గ్రామీణుల్లో ఉన్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థ.

★ ప్రకృతి విపత్తులు (వరద, కరవు).

★ కుటీర, చేనేత పరిశ్రమలు దెబ్బతినడం.

★ కులపరమైన, రాజకీయ ఘర్షణలు.

★ ఆర్థిక, సాంఘిక అసమానతలు.



R-30-6-18

| పట్టణ ప్రట్టణ సముదాయాల్లో వివిధ రంగాల ప్రాధాన్యం | | | |
|---|---|---|---|
| రంగం | పట్టణాలు/ పట్టణ సముదాయాల సంఖ్య | మొత్తం పట్టణాలు /పట్టణ సముదాయాల సంఖ్యలో శాతం | పట్టణ జనాభాలో శాతం |
| ప్రాథమిక రంగం | 1756 | 47.50 | 15.89 |
| పరిశ్రమలు | 723 | 19.60 | 49.69 |
| వాణిజ్యం | 460 | 12.40 | 7.30 |
| రవాణా | 22 | 0.60 | 0.37 |
| సేవలు | 736 | 19.90 | 21.75 |
| **మొత్తం** | 3697 | 100.00 | 100.00 |

## పట్టణీకరణ - సమస్యలు

## (Urbanisation - Problems)

1. **సామాజిక సమస్యలు (Social Problems):**

✪ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమై, కేంద్రక కుటుంబాలు (Nuclear Family) ఏర్పడుతున్నాయి.

✪ బంధుత్వం (Kinship) 2 లేదా 3 తరాలకు మాత్రమే పరిమితం అవుతోంది.

✪ భర్త ఆధిపత్య కుటుంబం (Husband–dominant) క్రమంగా భార్యకు సమ ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు నిర్ణయాలు తీసుకోవడంలో పాత్ర పోషిస్తోంది.

✪ కుల ప్రాధాన్యం తగ్గుతూ వస్తోంది.

✪ కులాలు, ఉప కులాల సంలీనం జరుగుతోంది.

✪ గ్రామీణ మహిళలతో పోల్చితే పట్టణ మహిళలు అక్షరాస్యులు. స్వేచ్ఛ, హోదా కలిగి ఉంటారు.

✪ వేతనపరంగా మహిళలు పురుషులతో సమాన ప్రాతినిధ్యాన్ని పొందారు. కానీ విడాకులు, పునర్వివాహాలు ఎక్కువగా ఉండటం కలత చెందించే అంశం.

✪ జాజ్‌మనీ వ్యవస్థ బలహీనపడుతోంది.

✪ బాల నేరస్తులు, వ్యభిచారం, మద్యపానం, డ్రగ్స్ వాడకం లాంటి సమస్యలు తీవ్రమవుతున్నాయి.

✪ లింగ నిష్పత్తి 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ నిష్పత్తితో (943) పోల్చితే పట్టణాల్లో తక్కువగా ఉండటం (1000 : 936)

2. **ఆర్థిక సమస్యలు (Economic problems):**

✪ మౌలిక సదుపాయాలు, కనీస వసతులు కల్పించడం కష్టమవుతుంది.

✪ భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మురికివాడలో ఉన్నారు.

**ఉదా:** అత్యధిక మురికివాడల జనాభా ఉన్న రాష్ట్రాలు.

1. మహారాష్ట్ర, 2. పశ్చిమ్ బంగ

✪ NSSO 65వ రౌండ్ సర్వే ప్రకారం 6% 'పాక్షిక పక్కా' (Semi–Pucca) ఇళ్లలో, 2% కబ్జా ఇళ్లలో నివసిస్తున్నారు.

✪ 2011 జనాభా లెక్కల ప్రకారం మురికివాడలో నివసించే కుటుంబాల సంఖ్య 13.75 మిలియన్లు (దేశ జనాభాలో 17%).

- ✪ పట్టణ జనాభా పెరగడం వల్ల పట్టణ నిరుద్యోగం; అల్ప ఉద్యోగిత లాంటి పరిణామాలు తలెత్తుతున్నాయి.
- ✪ గ్రామీణ ప్రాంతాల్లోని కుల వృత్తులు ధ్వంసం అవుతున్నాయి. జీవనోపాధి ప్రశ్నార్థకం అవుతుంది.
- ✪ నిరుద్యోగం, పేదరికం పెరగవచ్చు.

**3. భౌతిక సమస్యలు (Physical Problems):**

- ✪ జనాభా పెరగడం వల్ల భూ, రవాణా, తాగునీటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.
- ✪ ప్రస్తుతం మెట్రోపాలిటన్ పట్టణాల్లో రోజుకు ఒక గంట కూడా నీటి సరఫరా జరగట్లేదు.
- ✪ ఎలక్ట్రిక్ గాడ్జెట్స్ అధికంగా వాడటం వల్ల, పరిశ్రమల ఏర్పాటు వల్ల కరెంట్ కొరత ఏర్పడుతోంది. ఘన వ్యర్థాల సమస్య రోజు రోజుకీ పెరుగుతోంది.
- ✪ కాలుష్యం బాగా పెరిగిపోవడం వల్ల మానసిక, శారీరక అనారోగ్యం, క్యాన్సర్ లాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఉదా: హైదరాబాద్ నగరంలో 40% ప్రజలకు తాగునీరు అందట్లేదు. బెంగళూరు నగరంలో 50% ఇళ్లకు సరైన డ్రైనేజీ సౌకర్యం లేదు.
- ◆ భారత పట్టణ వ్యవస్థాపక సౌకర్యాల నివేదిక – 2011 ప్రకారం 2012 నుంచి 2031 నాటికి ప్రాథమిక సౌకర్యాల కల్పనకు రూ. 40 లక్షల కోట్లు అవసరమవుతాయి.
- ◆ ఇప్పటికీ 18.78 మిలియన్లమందికి గృహ వసతి లేదు.
- ◆ 2011 లెక్కల ప్రకారం 70.6% మందికి మాత్రమే నీటి సౌకర్యం ఉంది. ఇది చైనాలో 91%, దక్షిణాఫ్రికాలో 86%, బ్రెజిల్‌లో 80% గా ఉంది.
- ◆ 2011 ప్రకారం ఇప్పటికీ 13% పట్టణ జనాభా బహిరంగ మల విసర్జన చేస్తున్నారు.

**పట్టణీకరణ ప్రయోజనాలు**

సామాజిక రంగం:

- ◆ మత సహనం పెరిగి, లౌకికవాద దృక్పథం అలవడుతుంది.
- ◆ సామాజిక రుగ్మతలైన సతీ సహగమనం, బాల్య వివాహాలను నిషేధించారు. వితంతు పునర్వివాహాలను ప్రోత్సహిస్తున్నారు.
- ◆ 'అస్పృశ్యత' అనే భేద భావం తొలగిపోతుంది.

ఆర్థిక రంగం

- ◆ పట్టణీకరణ వల్ల అందరికీ నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చి ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.
- ◆ ద్వితీయ, తృతీయ రంగాలు విస్తరిస్తాయి.
- ◆ భారత స్థూల జాతీయోత్పత్తిలో పట్టణ ప్రాంతాల వాటా 1950 – 51లో 29% ఉంటే, 1980 – 81లో 47%కి, 2001 నాటికి 63% కి చేరింది. 2021 నాటికి ఇది 75% శాతానికి చేరుతుందని అంచనా.
- ● చండీగఢ్, గాంధీనగర్, భోపాల్, భువనేశ్వర్ లాంటి కొత్త రాష్ట్ర రాజధానుల్లో అభివృద్ధిని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధుల ద్వారా వేగవంతం చేసింది.

**పంచవర్ష ప్రణాళికలు, పట్టణ కార్యక్రమాలు, ప్రణాళికలు**

**1. మొదటి, రెండు పంచవర్ష ప్రణాళికలు (1952 - 57, 1957 - 62):**

- ● ఈ కాలంలో పలు సంస్థలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఈ కాలంలో టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆర్గనైజేషన్, నేషనల్ బిల్డింగ్ ఆర్గనైజేషన్, ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ లాంటి సంస్థలను ఏర్పాటు చేసింది.
- ● ఢిల్లీ మాస్టర్ ప్లాన్ ఇతర రాష్ట్రాల్లో నగర ప్రణాళికలకు ఒక నమూనాగా పనిచేసింది.
- ● ఈ కాలంలో రాష్ట్రాల పట్టణ భూ నియమాల కోసం మాస్టర్ ప్రణాళికను తయారు చేయడానికి సహకారం అందించారు.

**2. మూడో పంచవర్ష ప్రణాళిక (1961 – 66):**

- ఇది పట్టణాభివృద్ధి ప్రణాళికల్లో ఒక చారిత్రకమైన మలుపు. ఇది సమతౌల్య ప్రాంతీయ అభివృద్ధిలో నగరాలు, పట్టణాల ప్రాముఖ్యాన్ని గుర్తించింది. అప్పుడే ప్రాంతీయ పట్టణ ప్రణాళికా విధానాన్ని ప్రారంభించాలని సూచించారు.

**3. నాలుగో పంచవర్ష ప్రణాళిక (1969 – 74):**

- మూడో ప్రణాళికలోని ప్రాంతీయ, గ్రామీణ అభివృద్ధిని కొనసాగించింది. ఇందులో 72 పట్టణ కేంద్రాలకు అభివృద్ధి ప్రణాళికలను చేపట్టారు.

**4. అయిదో పంచవర్ష ప్రణాళిక (1974 – 79):**

- పట్టణ భూ పరిమితి చట్టాన్ని 1976లో అమలు చేశారు.
- మహారాష్ట్ర ప్రభుత్వం 1974లో ముంబయి మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ యాక్ట్‌ను ఆమోదించింది.
- ముంబయి మెట్రోపాలిటన్ రీజనల్ డెవలప్‌మెంట్ అథారిటీని కూడా 1975, జనవరి 26న ప్రారంభించారు.
- పట్టణ స్థానిక సంస్థల ప్రాజెక్టులు, గృహ నిర్మాణ బోర్డులు, ఇతర సంస్థలకు నిధులు సమకూర్చడానికి హౌజింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను (HUDCO) స్థాపించారు.

**5. ఆరో పంచవర్ష ప్రణాళిక (1978 – 83):**

- చిన్న, మధ్య తరహా పట్టణాల (లక్ష కంటే తక్కువ జనాభా ఉన్నవి) అభివృద్ధి అవసరాన్ని గుర్తించింది.
- చిన్న, మధ్యస్థ పట్టణాల సమీకృత అభివృద్ధి (IDSMT) విధానాన్ని కేంద్ర ప్రభుత్వం 1979లో ప్రారంభించింది.

IDSMT పథకం ద్వారా 200 చిన్న, మధ్యస్థ పట్టణాల ప్రయోజనమే లక్ష్యంగా 96 కోట్లను కేటాయించారు.

**6. ఏడో ప్రణాళిక:**

- జాతీయ పట్టణీకరణ కమిషన్ 1988 ఆగస్టులో తన నివేదికను సమర్పించింది. దీన్ని బిల్లు రూపంలో 56వ రాజ్యాంగ సవరణగా 1989లో లోక్‌సభలో ప్రవేశపెట్టారు.
- దీన్ని పట్టణ, స్థానిక సంస్థలకు రాజ్యాంగ హోదాను మంజూరు చేసే మొదటి ప్రయత్నంగా అభివర్ణించవచ్చు.
- ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదించడంతో 1993 మార్చిలో అమల్లోకి వచ్చింది. ఇదే 74వ రాజ్యాంగ సవరణ

**7. ఎనిమిదో ప్రణాళిక:**

- మెగా సిటీ పథకాన్ని 1993 – 94లో ప్రవేశపెట్టారు. ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ అయిదు మెగా నగరాలు ఇందులో ఉన్నాయి.

**8. తొమ్మిదో ప్రణాళిక (1997 – 2002):**

- రాష్ట్ర పట్టణీకరణ వ్యూహం వివిధ పట్టణ అభివృద్ధి కార్యక్రమాల మధ్య సమన్వయం ఏర్పడాలని కోరింది.
- గతంలో ఉన్న NRYUBSP, PMIUPEP లాంటి కార్యక్రమాల స్థానంలో ఒక కొత్త కార్యక్రమం 'స్వర్ణ జయంతి షహరి రోజ్‌గార్ యోజనను (SJSRY)' 1997 డిసెంబరు నుంచి అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెండు ఉప పథకాలు ఉన్నాయి.

**అవి:** 1. పట్టణ స్వయం ఉపాధి కార్యక్రమం

2. పట్టణ వేతన ఉపాధి కార్యక్రమం

- ఇప్పటికే ఉన్న NRY, PMIUPEP లాంటి స్వయం ఉపాధి కార్యక్రమాలను దీంతో అనుసంధానం చేశారు.

**9. పదో పంచవర్ష ప్రణాళిక (2002 – 07):**

- పట్టణీకరణ, 1990లోని ఆర్థిక సరళీకరణ ఫలితంగా ఆర్థికవృద్ధిని వేగవంతం చేయడంలో కీలకపాత్ర పోషించిన వాస్తవాన్ని గుర్తించింది.

- దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలకు ఆశ్రయం కల్పించేందుకు 'వాల్మీకి – అంబేడ్కర్ ఆవాస్ యోజన (VAMBAY)' అనే కార్యక్రమాన్ని 2001 – 02లో ప్రారంభించారు.

**10. పదకొండో పంచవర్ష ప్రణాళిక (2007 – 12):**

- సామర్థ్యం పెంపు, మెరుగైన ఆర్థిక నిర్వహణ ద్వారా పట్టణ స్థానిక సంస్థల బలోపేతం.
- నిబంధనల సడలింపు, భూమి అభివృద్ధి ద్వారా నగరాల్లో సామర్థ్యం, ఉత్పాదకతను పెంచడం.
- పట్టణ మౌలిక రంగాలపై ప్రభుత్వరంగ గుత్తాధిపత్యం ఉపసంహరణ.
- సాంకేతికత, సృజనాత్మకతను (టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్) పెద్ద స్థాయిలో ఉపయోగించడం.
- కేరళలోని కుడుంబశ్రీ నమూనాతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లోని ఉత్తమ కార్యక్రమాలను SJSRY కింద అన్వయించాలని ప్రణాళికా సంఘం 2008లో సూచించింది.

**11. పన్నెండో పంచవర్ష ప్రణాళిక (2012 – 17):**

- పన్నెండో పంచవర్ష ప్రణాళిక కాలంలో జేఎన్ఎన్‌యూఆర్ఎం (JNNURM) పథకాన్ని కింది విధంగా సవరించారు.

  1. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ గవర్నెన్స్ (UIG)
  2. రాజీవ్ ఆవాస్ యోజన (RAY)
  3. రాజీవ్ ఆవాస్ యోజన కిందకురాని మురికివాడల్లో పునరావాసం
  4. సామర్థ్యం, పొదుపు

- డి.ఆర్. గాడ్గిల్ తన "The Industrial Evolution of India" అనే పుస్తకంలో పట్టణీకరణకు కారణాలను కింది విధంగా పేర్కొన్నారు.

  1. రైల్వే వ్యవస్థ అభివృద్ధి
  2. 19వ శతాబ్దంలో సంభవించిన కరవు, క్షామం
  3. పారిశ్రామిక అభివృద్ధి
  4. పట్టణాల్లో స్థిరపడాలనే భూస్వాముల ఆలోచన

**రచయిత: దాసరి రాజేందర్**

www.eenadupratibha.net